# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ సంపుటి: 18 సంచిక: 334 శుక్రవారం, 01 ఆగస్టు 2025 పేజీలు: 07 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com


# కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనమే!

- బనకచర్లతో పార్టీకి ఇక సమాధే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల కుతకుత
- రేవంత్‌పై రగులుతున్న నేతలు.. బనకచర్లపై ధిక్కార స్వరం
- పీసీసీ, సీఎల్పీ, క్యాబినెట్‌లో చర్చించి తీరాలంటూ డిమాండ్
- ఆ తర్వాతే ప్రతిపాదిత కమిటీకి పేర్లు ఇవ్వాలని స్పష్టీకరణ
- కాదని వెళ్తే రాజకీయంగా తలలెగరడం ఖాయమని హెచ్చరిక
- ఒక్కడి కోసం మా భవిష్యత్తు పణంగా పెట్టాల్నా? అని ప్రశ్న
- ఇక్కడ వ్యతిరేకించి ఢిల్లీలో సంతకం ఎలా పెడతారని నిలదీత




**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

గోదావరి, కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటాను చెరబట్టేందుకు ఏపీ చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు.. కాంగ్రెస్‌లో కాకరేపుతున్నది. గురుభక్తితో బనకచర్లకు పరోక్షంగా మద్దతుగా నిలుస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిపై పాత కాంగ్రెస్ నేతలు రగిలిపోతున్నారు. రేవంత్ తీరుపై ఒక్కొక్కరుగా ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. బనకచర్లకు ఒక్క ఇటుక పడినా అది.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సమాధికి పునాది అవుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను నామరూపాల్లేకుండా చేసే బనకచర్లపై సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న తీరుపై

అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. కాంగ్రెస్‌కు మరణశాసనంలాంటి బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదంటూ తేల్చిచెప్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినా.. ఎవరు చెప్పినా ఒప్పుకొనే సమస్యే లేదని స్పష్టంచేస్తున్నారు. సీఎల్పీ, పీసీసీ, క్యాబినెట్‌లో దీనిపై చర్చించాల్సిందేనని పట్టుబడుతున్నారు.

చర్చలేకుండా వెళ్లి సంతకాలు పెడితే ఉపేక్షించే ప్రసక్తేలేదని, దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, ప్రభుత్వం, పార్టీలో పెద్ద ఎత్తున చర్చ పెట్టాల్సిందేనని తెగేసి చెప్తున్నారు. 'ఇది రేవంత్‌రెడ్డి సొంత రాజ్యం కాదు.. ఆ ఒక్కడి కోసం రాష్ట్రంలో పార్టీని సమాధి చెయ్యాలా? ఆ ఒక్కడి కోసం మా రాజకీయ భవిష్యత్తును ఎందుకు ...మిగతా 2లో



# సర్కార్ చేతికి కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్

**3 వాల్యూమ్స్.. 650 పేజీలు**

**రాహుల్ బొజ్జాకు అందించిన పీసీ ఘోష్**

**సీఎస్‌కు అందజేసిన ఇరిగేషన్ సెక్రెటరీ**

**రిపోర్ట్‌లోని అంశాలపై సర్వత్రా ఉత్కంఠ**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి విచారణ నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ...మిగతా 2లో



# మూడు నెలల్లో తేల్చండి

**ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పు**

**స్పీకర్‌కు సర్వోన్నత న్యాయస్థానం సూచన**

**ఎక్కువ కాలం పెండింగ్ సరికాదని వ్యాఖ్య**

**ఆలస్యాన్ని నివారించేందుకే కాలపరిమితి చెబుతున్నామన్న బెంచ్**

**విచారణను పొడిగించవద్దన్న సుప్రీంకోర్టు**

**ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్ అన్నట్లు ఉండొద్దని కామెంట్**

**ఫిరాయింపులపై పార్లమెంటే చట్టం తేవాలని సూచన**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ శాసన సభ స్పీకర్‌ను ఆదేశించింది. తీర్పు వచ్చిన తర్వాత మూడు నెలలకు మించకుండా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఏండ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడం సరికాదని తెలిపింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని అత్యున్నత ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంటే చట్టం తీసుకురావాలని అభిప్రాయపడింది. 2023 నవంబర్‌లో తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు.. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పుకొన్న దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికపూడి గాంధీ, కాలె యాదయ్య, బండ్ల క్రిష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రకాశ్‌గౌడ్‌పై అనర్హత వేటు వేయాలని ...మిగతా 2లో

# కమ్యూనిస్టులకు బీజేపీ ఆహ్వానం.. కలిసి పని చేద్దాం!

**కమ్యూనిస్టులకు ఆహ్వానం పలుకుతున్న బీజేపీ..**

**ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం క్షీణించిపోయింది..**

**కమ్యూనిస్టులు బీజేపీలో చేరితే పార్టీ బలోపేతం అవుతుంది**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ఒకప్పుడు బీజేపీకి కమ్యూనిస్టులు అంటే అస్సలు నచ్చేది కాదు.. ఎర్ర జెండాకు వ్యతిరేకంగా, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఎప్పుడూ ...మిగతా 2లో

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

**ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై..**

**చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన న్యాయమూర్తికి కృతజ్ఞతలు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ...మిగతా 2లో

# కాంగ్రెస్ జనహిత పాదయాత్ర షురూ



రంగారెడ్డి జిల్లా పరిగిలో నుంచి..

హాజరైన తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, చీఫ్ మహేశ్ కుమార్

**తరలివచ్చిన రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులు**

# భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

**ఇది మోదీకి, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు**

**ట్రంప్ సుంకాలు విధిస్తామని చెబుతున్నారు**

**ప్రధాని మోదీ ఎందుకు సమాధానం చెప్పట్లేదు**

**కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు**



# హెచ్‌సీఏ జగన్మోహనరావుపై సస్పెన్షన్ వేటు

**హెచ్‌సీఏలో అక్రమాలు**

**తీవ్రంగా పరిగణించిన అపెక్స్ కౌన్సిల్**

**ఇప్పటికే జగన్మోహనరావు, తదితరుల అరెస్ట్**



# పాకిస్థాన్‌కు భారత్ ఝలక్

**చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు**

**సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత**


**జమ్ముకశ్మీర్‌లో కీలక ప్రాజెక్టులపై కేంద్రం దృష్టి**

**సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు పునరుద్ధరణకు చర్యలు**



# కమ్యూనిస్టులకు బీజేపీ ఆహ్వానం.. కలిసి పని చేద్దాం!

- మొదటిపేజీ తరువాయి



తిరస్కరించే పార్టీగా బీజేపీ పేరుగాంచింది. అయితే, ఇప్పుడు పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు చేసిన తాజా వ్యాఖ్యలు ఈ మార్పుకు సంకేతం? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే, రామచంద్ర రావు ఇటీవల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో మాట్లాడుతూ.. కమ్యూనిస్టులను బీజేపీలోకి రావాలని ఆహ్వానించారు.. నేను కమ్యూనిస్టులను అవమానపర్చడం లేదు.. కానీ, వారి పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా క్షీణించింది.. ఖమ్మం, నల్గొండ జిల్లాలో కూడా వారి ప్రస్థానం దాదాపు ముగిసింది అన్నారు. వారిలో చాలా మంది నాతో మాట్లాడుతూనే ఉంటారని పేర్కొన్నారు. ఇక, పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు కరడు కట్టిన కమ్యూనిస్టులు కూడా బీజేపీలో చేరి పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్ర రావు గుర్తుచేశారు. అలాగే, తెలంగాణలో కూడా కమ్యూనిస్టులు బీజేపీ వైపు చూడాలని పిలుపునిచ్చారు. ఇకపై కమ్యూనిస్టులు ఒకటి రెండు సీట్లు గెలవడం తప్ప పెద్ద ప్రభావం చూపలేరని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, కమ్యూనిస్టు నేపథ్యం ఉన్న వారిని కూడా బీజేపీ సానుకూలంగా స్వీకరించడానికి సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే, కమ్యూనిస్టుల పని తీరు, పోరాట పటిమ తనకు బాగా తెలుసు అని టీబీజేపీ చీఫ్ రామచంద్ర రావు అన్నారు. కాబట్టి వారి రాకతో బీజేపీకి మరింత బలం చేకూరుతుందని ఆయన విశ్వాసం చేశారు. ఇప్పటికే నక్సల్ అనుబంధ సంస్థలో పని చేసిన ఈటెల రాజేందర్ లాంటి నేతలు బీజేపీలో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు మతవాద పార్టీగా పేరు పొందిన బీజేపీ, ఇప్పుడు కమ్యూనిస్టుల పట్ల కూడా సానుకూలంగా వ్యవహరిస్తోంది. కమ్యూనిస్టులను పార్టీకి ఆహ్వానించడం, రాజకీయ సమీకరణల్లో కొత్త మార్పుకు సంకేతమా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఏది ఏమైనప్పటికీ, కమ్యూనిస్టుల పట్ల బీజేపీ వైఖరి మారినట్లు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు వ్యాఖ్యలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

# మూడు నెలల్లో తేల్చండి

- మొదటిపేజీ తరువాయి



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన రిట్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశానికి సంబంధించి స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేయడం, చర్యలు తీసుకోవడానికి నిర్దేశిత కాలపరిమితి విధించే అంశంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చా? అన్న అంశంపై సుప్రీంకోర్టు.. తెలంగాణ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున న్యాయవాదుల వాదనలను విన్నది. మూడు రోజులపాటు వరుసగా దీనిపై వాదనలు నడిచాయి. తుది తీర్పును రిజర్వు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ఏప్రిల్ 3న ప్రకటించింది. దేశంలోని రెండు రాజ్యాంగ వ్యవస్థలకు సంబంధించిన అంశం కావడంతో సుదీర్ఘ వాదనలను విన్న జస్టిస్ గవాయ్ ధర్మాసనం.. మూడు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు సూచిస్తూ తీర్పును వెలురించింది. దీంతో అక్టోబర్ 31వ తేదీలోపు ఫిరాయింపు పిటీషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనమే!

- మొదటిపేజీ తరువాయి

పణంగా పెట్టాలి' అని నిలదీస్తున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులంతా ముక్తకంఠంతో బనకచర్ల వ్యవహారాన్ని వ్యతిరేకిస్తున్నారు. అవసరమైతే ఈ విషయంలో మర్లవడేందుకు కూడా సిద్ధమని తెగేసి చెప్తున్నారు. కాదూకూడదంటూ మోనార్కులా ముందుకెళ్తే రాజకీయంగా 'తలలు' ఎగరడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

''బనకచర్లతో కాంగ్రెస్‌లో భూకంపం' శీర్షికన బుధవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనం సంచలనం సృష్టించింది. రాజకీయ వర్గాలు, పరిశీలకులు, కాంగ్రెస్ నేతల్లో ఎక్కడ చూసినా దీనిపై చర్చ కొనసాగింది. బనకచర్ల ప్రాజెక్టుపై ముందుకెళ్తే పార్టీకి, తమ భవిష్యత్తుకు రాజకీయంగా సమాధి తప్పదంటూ కాంగ్రెస్ నేతల్లో జరుగుతున్న చర్చను 'నమస్తే తెలంగాణ' బయట పెట్టడం సంచలనంగా మారింది. ఈ కథనం వల్ల తమకు కొంత భరోసా దొరికినట్టయిందని అసలు కాంగ్రెస్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. 'నమస్తే తెలంగాణ' రాసిన ప్రతి అక్షరం సత్యమని, బనకచర్లకు అంగీకరిస్తే తెలంగాణలో కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండబోవని, మరికొన్ని దశాబ్దాల దాకా కాంగ్రెస్ గురించి ఆలోచించే పనే ఉండబోదని అసలు కాంగ్రెస్ నేతలు వాపోయారు.

ఇప్పటికే ఆ పార్టీ విద్యార్థి సంఘాలు యూనివర్సిటీలకు వెళ్తున్నాయి. విద్యార్థులను కూడా చైతన్యపరుస్తున్నరు. ఈ తరుణంలో బనకచర్ల మా పార్టీ పాలిట మరణశాసనమే' అని దక్షిణ తెలంగాణకు చెందిన ఓ ఎంపీ వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్ ముందున్నవి రెండే మార్గాలు. ఒకటి బనకచర్లను ససేమిరా వ్యతిరేకించడం.. రెండు బనకచర్లను ఆమోదించి మేమంతా రాజకీయంగా సమూహిక ఆత్మహత్య చేసుకోవడం. వీటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉన్నది' అని ఓ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. 'అసలు రేవంత్‌రెడ్డి ఎవరు? తెలంగాణ పట్ల ఆయన నిబద్ధత ఎంత? తెలంగాణ అన్నా.. ప్రభుత్వమన్నా.. కాంగ్రెస్‌పార్టీ అన్నా ఆయన ఒక్కరేనా? ఆయనేమైనా మోనార్కా? బనకచర్లపై సంతకం పెట్టే ముందు ఆయన ఎవరితో చర్చించారు? ఎవరి ఆమోదం తీసుకున్నారు? బనకచర్లను వ్యతిరేకిస్తామని హైదరాబాద్‌లో మాకు చెప్పి, బహిరంగంగా విలేకరులకు చెప్పి ఢిల్లీకి పోయి సంతకాలు పెట్టి వస్తారా? ఇదేం పద్ధతి? ఆయన ఎలాగూ దెబ్బతిని ఉన్నరు. మమ్మల్నందరినీ నాశనం చేస్తామంటే ఊరుకుంటామా?' అని ఓ సీనియర్ మంత్రి అగ్గిమీద గుగ్గిలమయ్యారు.

ఎంపీలు, ఎమ్మెల్యేల్లో ఇదే చర్చ

బనకచర్లపై ప్రభుత్వం, పార్టీ, తెలంగాణ సమాజంలోనూ కూలంకషంగా చర్చ జరిగిన తర్వాతే ఒక నిర్ణయానికి రావాలని వారంతా ముక్తకంఠంతో అభిప్రాయపడ్డారు. 'తెలంగాణ ఇరిగేషన్ నిపుణులు, విశ్రాంత ఇంజినీర్లను పిలిపించి ప్రభుత్వం దీనిపై చర్చించాలి. బనకచర్ల పర్యవసానాలు ఏమిటి? అనేదానిపై నిర్ధారణకు రావాలి. ఆ తర్వాత టీపీసీసీ స్థాయిలో దీనిపై సమగ్ర చర్చ జరపాలి. అనంతరం సీఎల్పీ సమావేశం నిర్వహించి బనకచర్లపై తీసుకున్న నిర్ణయానికి దాని ఆమోదం పొందాలి. ఆ తర్వాత క్యాబినెట్ సమావేశం నిర్వహించి అధికారికంగా అందులో పాలసీ ఖరారు చేయాలి. ఇదంతా జరిగేదాకా బనకచర్లపై ప్రతిపాదిత కమిటీకి తెలంగాణ ప్రభుత్వం పేర్లు ఇవ్వనేకూడదు. కమిటీ ఏర్పాటు విషయాన్ని పూర్తిగా పెండింగ్‌లో పెట్టాలి' అనే డిమాండ్‌ను ముఖ్యమంత్రికి వినిపించాలని ఈ చర్చల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక అవగాహనకు వచ్చినట్టు పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి.

# సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :



సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ సరైన నిర్ణయం తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వైఖరి విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో ఏకంగా 60 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్న బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శించడం సిగ్గుచేటని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీలతో పాటు వందల మంది ఎంపీటీసీలను బీఆర్ఎస్‌లోకి మార్పించారని గుర్తుచేశారు. "అప్పుడు చట్టాలు వర్తించలేదా?" అంటూ ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్ రోజుకో డ్రామాను తెరమీదకు తీసుకువస్తుందని, బీఆర్ఎస్ డబుల్ గేమ్‌ను ప్రజలు గమనిస్తున్నారని ఆయన వివరించారు.

# పాకిస్థాన్‌కు భారత్ ఝలక్

- చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు
- సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత
- జమ్ముకశ్మీర్‌లో కీలక ప్రాజెక్టులపై కేంద్రం దృష్టి
- సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు పునరుద్ధరణకు చర్యలు

నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :

చీనాబ్ నదిపై గతంలో నిలిపివేసిన సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టును పునఃప్రారంభించడం ద్వారా పాకిస్థాన్‌కు భారత్ అడ్డుకట్ట వేయనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాల నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేసిన తర్వాత భారత్ జమ్ముకశ్మీర్‌లో పలు కీలక ప్రాజెక్టులపై దృష్టిసారించింది. ఈ క్రమంలో ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టు పునరుద్ధరణకు సిద్ధమవుతోంది. చీనాబ్ నదిపై గతంలో నిలిపివేసిన సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ మేరకు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఇటీవల అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించింది. ఇదివరకే తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడం, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1,856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ. 22 వేల కోట్లు అవుతుందని అంచనా. దీనిని రెండు దశల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. చివరగా పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు కూడా రావడంతో ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైనట్లు తెలుస్తోంది.



# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

- మొదటిపేజీ తరువాయి

నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.



**లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు**

కష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.

# సర్కార్ చేతికి కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్

- మొదటిపేజీ తరువాయి

నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగానిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.



# భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

- ఇది మోదీకి, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు
- ట్రంప్ సుంకాలు విధిస్తామని చెబుతున్నారు
- ప్రధాని మోదీ ఎందుకు సమాధానం చెప్పట్లేదు
- కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ, ప్రజాస్వరం :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25శాతం సుంకాలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మండిపడ్డారు. ట్రంప్ 3032 సార్లు కాల్పుల విరమణపై ప్రకటన చేరశారని.. ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయని వ్యాఖ్యానించారన్నారు. ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారని.. అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. దీని వెనుక అసలు కారణాలు ఏంటీ? ఆయనపై ఎవరి నియంత్రణ ఉంది? విదేశాంత మంత్రి ప్రసంగాలు చేస్తూ.. దేశ విదేశాంగ విధానం ఆకట్టుకుంటుందని చెబుతున్నారని విమర్శించారు. ఓ వైపు అమెరికా.. మరో వైపు చైనా వెంట పడుతోందని.. ప్రతినిధి బృందాలను పంపినా ఓ దేశం పాకిస్తాన్ వైఖరిని ఖండించలేదన్నారు. దేశాన్ని ఎలా పరిపాలిస్తున్నారంటూ నిలదీశారు. పూర్తిగా గందరగోళ పరిస్థితి ఉందని.. మోదీ తన ప్రసంగంలో చైనా, ట్రంప్ పేర్లను ప్రస్తావించలేదని.. పాకిస్తాన్ సైనిక అధిపతితో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భోజనం చేస్తున్నారని.. తాము గొప్ప విజయం సాధించామని ప్రధాని చెబుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ విషయం ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈ విషయం తెలుసునన్నారు. ఈ విషయంలో ట్రంప్ వాస్తవాలు చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తుందని ప్రపంచమంతా తెలుసునని.. అదానీకి సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందన్నారు. మోదీ ఒకే వ్యక్తి పని చేస్తారని.. ఆ వ్యక్తి అదానీ మాత్రమేనన్నారు.

# కాంగ్రెస్ జనహిత పాదయాత్ర షురూ

- రంగారెడ్డి జిల్లా పరిగిలో నుంచి..
- హాజరైన తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- తరలివచ్చిన రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం గురువారం (జులై 31) పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు. శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ ముందుకు సాగారు. పాదయాత్ర పూర్తైన తర్వాత రాత్రి పల్లె నిద్ర చేయనున్నారు. శుక్రవారం (ఆగస్టు 01) ఉదయం శ్రమదానం చేసిన అనంతరం మధ్యాహ్నం పార్టీ నేతలతో భేటీ అవుతారు. అదేరోజు మెదక్ జిల్లా అందోల్ లో సాయంత్రం పాదయాత్ర కొనసాగుతుంది. ఉదయం అక్కడే శ్రమదానం చేసిన తర్వాత.. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో, 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో, 4న కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పాదయాత్ర చేపట్టనున్నారు. జులై 31 గురువారం నుంచి ఆగస్టు 4 వరకు మొదటి విడత జనహిత పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో సమావేశం ఉంటుంది. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో కార్యక్రమాలు ముగిశాక రెండో విడతగా పాదయాత్ర, శ్రమదానాలు ఆగస్టు 8 నుంచి యథావిధిగా కొనసాగుతాయని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.



# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై సస్పెన్షన్ వేటు

- హెచ్‌సీఏలో అక్రమాలు
- తీవ్రంగా పరిగణించిన అపెక్స్ కౌన్సిల్
- ఇప్పటికే జగన్మోహనరావు, తదితరుల అరెస్ట్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :




హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ ఆరోపణలు, అధికార దుర్వినియోగానికి సంబంధించిన తీవ్రమైన ఆరోపణల నేపథ్యంలో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని, తదుపరి విచారణ పూర్తయ్యే వరకు జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ కార్యకలాపాల్లో పాల్గొనరాదని ఆదేశించింది. ప్రస్తుతం హెచ్‌సీఏ వ్యవహారాలను తాత్కాలికంగా అపెక్స్ కౌన్సిలే పర్యవేక్షిస్తోంది.

**సస్పెన్షన్‌కు దారితీసిన ప్రధాన కారణాలు:**

ఆర్థిక అవకతవకలు, నిధుల దుర్వినియోగం: జగన్మోహన్‌రావుతో పాటు కార్యదర్శి ఆర్. దేవరాజ్, కోశాధికారి సి.జె. శ్రీనివాస్‌రావులపై నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ, మోసం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. సుమారు రూ.2.3 కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలున్నాయి. క్రికెట్ బంతులు, క్యాటరింగ్ సేవలు, ఎలక్ట్రికల్ మెటీరియల్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపణలున్నాయి.

**ఫోర్జరీ ఆరోపణలు:** 2023 హెచ్‌సీఏ ఎన్నికల్లో పోటీ చేయడానికి జగన్మోహన్‌రావు ఫోర్జరీ చేసిన క్రికెట్ క్లబ్ సభ్యత్వాన్ని ఉపయోగించారని ఆరోపణలున్నాయి. గౌలిపురా క్రికెట్ క్లబ్ నకిలీ సభ్యత్వాన్ని సమర్పించారని సీఐడీ అధికారులు గుర్తించారు.

**ఐపీఎల్ టికెట్ల వివాదం:** 2025 ఐపీఎల్ సీజన్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యాన్ని అదనపు కాంప్లిమెంటరీ టికెట్ల కోసం బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపణలున్నాయి. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం సామర్థ్యంలో 10 శాతం (3,900 టిక్కెట్లు) ఇవ్వాలని ఒప్పందం ఉన్నప్పటికీ, జగన్మోహన్‌రావు అదనంగా టిక్కెట్లు డిమాండ్ చేశారని ఎస్ఆర్‌హెచ్ ఆరోపించింది. ఈ విషయమై ఎస్ఆర్‌హెచ్ బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కు లేఖ రాసింది.

బీసీసీఐ లోధా కమిటీ సిఫార్సుల ఉల్లంఘన: బీసీసీఐ లోధా కమిటీ సిఫార్సుల మేరకు హెచ్‌సీఏలో అమలు చేయాల్సిన మార్పులను జగన్మోహన్‌రావు అడ్డుకున్నారని, పాలనలో పారదర్శకత లోపించిందని అపెక్స్ కౌన్సిల్ ఆరోపించింది.

నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ ఆరోపణలపై జగన్మోహన్‌రావుతో పాటు కార్యదర్శి ఆర్. దేవరాజ్, కోశాధికారి సి.జె. శ్రీనివాస్‌రావు, సీఈఓ సునీల్ కాంత్, జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, ఆయన భార్య జి. కవితలను తెలంగాణ సీఐడీ ఇటీవల అదుపులోకి తీసుకుంది. వారిపై సెక్షన్ 465 (ఫోర్జరీ), 468 (మోసం కోసం ఫోర్జరీ), 471 (ఫోర్జరీ చేసిన పత్రాన్ని ఉపయోగించడం), 403 (ఆస్తిని అక్రమంగా వినియోగించుకోవడం), 409 (పబ్లిక్ సర్వెంట్ ద్వారా క్రిమినల్ నమ్మక ద్రోహం), 420 (మోసం) కింద కేసులు నమోదయ్యాయి.ఈ పరిణామాల నేపథ్యంలో వైస్ ప్రెసిడెంట్ దల్జీత్ సింగ్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ వ్యవహారం తెలంగాణ క్రికెట్ వర్గాల్లో సంచలనం సృష్టించింది. రాబోయే రోజుల్లో అపెక్స్ కౌన్సిల్ మరిన్ని సమావేశాలు నిర్వహించి, తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోనుంది. క్రికెట్ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని హెచ్‌సీఏ పేర్కొంది.

# భార్యను చంపిన భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష




సిద్దిపేట, (ప్రజాస్వరం) :

భార్యను చంపిన భర్తకు యావజ్జీవ కారాగార జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. సాయి రమాదేవి తీర్పు వెల్లడించినట్లు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. కమీషనర్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక.లోని రాయచూర్ కు చెందిన ఫిర్యాది గట్టు వీరేష్ రెడ్డి తన చెల్లెలు ఇందిరా ను పై నేరస్తునికి కట్న కానుకలు ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు. కొన్ని రోజులు సంసారం సాఫీగానే సాగింది తర్వాత భర్త అత్తమామలు ఆడపడుచులు అదనపు కట్నం తీసుకొని రమ్మని మానసికంగా శారీరకంగా ఆమెను హింసించినారు. 9 / 4 /2019 ఇందిరా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పదివేల రూపాయలు అదనపు కట్నం కావాలని లేకుంటే బంగారం గుంజుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపింది. 10042019 ఇందిరా చనిపోయిందని ఫోను రాగానే ఫిర్యాది తన కుటుంబ సభ్యులు కలసి విఠలాపూర్ కు వచ్చి చూడగా ఫిర్యాదు చెల్లెలు ఇందిరా చనిపోయి ఉన్నది ఇందిరా మృతదేహాన్ని చూసిన తర్వాత పై నేరస్తుడు గొంతు పిసికి తన చెల్లెలు ఇందిరాను చంపినాడని ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్ఐ అశోక్, కేసు నమోదు చేసి అప్పటి రూరల్ సీఐ వెంకట్ రామయ్య కేసు పరిశోధన ప్రారంభించి పై నేరస్తుని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది.ఆరోజు నుండి సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. సాయి రమాదేవి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన అందున పై నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష, జీవిత ఖైదు, మరియు 2,000 రూపాయల జరిమాన విధించారు. నేరస్థునికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీవన్ రెడ్డి తన వాదనలు వినిపించారు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కీలక పాత్ర పోషించారు.సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, అప్పటి చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సాక్షులు కోర్టులో సాక్ష్యం చెప్పే సమయంలో మోటివేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను , కోర్టు కానిస్టేబుల్ రవి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రూరల్ సీఐ శ్రీను, అప్పటి చిన్న కోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, చిన్నకోడూర్ ఎస్ఐ సైఫ్ అలీ లను అభినందించి త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన



సిద్దిపేట, ( ప్రజాస్వరం ) :

చిన్నకోడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని డాక్టర్ మరియు సిబ్బంది ప్రతి ఒక్కరు డిప్యూటేషన్ మరియు ఇతరత్ర విధుల్లో ఉన్న లెటర్ రిజిస్టర్ లో పెట్టాలని తెలిపారు. అన్ని గదులు పరిశీలించి ల్యాబ్ లో ఎన్ని పరీక్షలు చేస్తున్నారు ఎక్కువగా ఎలాంటి పరీక్షలు చేస్తున్నారని ఆరా తీశారు. స్టోర్ రూమ్ లో మెడిసిన్ లను పరిశీలించి కాలం చెల్లిన మందులు వాడకూడదని తెలిపారు. రోగులతో మాట్లాడుతూ. పీహెచ్ఓ లో వైద్యం ఎలా చేస్తున్నారు ఆరా తీసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని మెరుగైన వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. ఏఎన్ఎం లతో మాట్లాడుతూ మీ గ్రామంలో ప్రెగ్నెన్సీ మహిళల వివరాలు కలిగి ఉండి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకునేలా, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని తెలిపారు.అనంతరం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పేమెంట్ కు ఎలాంటి ప్రాబ్లం ఉండదని త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రగతిపై ఎంపీడీవోతో సమీక్షించి చిన్నకోడూరు మండలంలో మొత్తం 521 ఇండ్లు మంజూరు కాగా 300 ఇండ్ల నిర్మాణంలో ప్రారంభించడం జరిగిందని మిగతా ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టి త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలని అన్నారు. అలాగే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న 17 ఇండ్లకు గాను ప్రారంభించిన 15 ఇండ్ల నిర్మాణం కూడా అతివేగంగా పూర్తి చేయించాలని ఎంపీడీవో జనార్ధన్ ను ఆదేశించారు.తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల డిస్పోజల్ ప్రగతిని పరిశీలించి అన్ని కేటగిరీలలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై రెవెన్యూ అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టి అవసరమైన నోటీసులు జారీచేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తాసిల్దార్ సలీమ్ మియా, డిప్యూటీ తాసిల్దార్ మధును ఆదేశించారు. చిన్నకోడూరు పోస్ట్ ఆఫీస్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా అందజేస్తున్న పింఛన్ పద్ధతిని పరిశీలించారు. పింఛన్ వస్తుందా లేదా అని పింఛన్ దారులతో మాట్లాడి తెలుసుకున్నారు. సాంకేతిక సమస్యల ఇబ్బంది లేకుండా చూసుకొని పింఛన్దారులందరికీ నిర్ణీత సమయంలో పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని పోస్ట్ మాస్టర్ కు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 2 ను సందర్శించి ఎరువుల సరఫరా రిజిస్టర్ ను పరిశీలించారు. ఎరువులు అక్రమంగా ఎవరికి సరఫరా జరగకుండా చూడాలని, ఎరువుల సరఫరా వివరాలు రైతు, గ్రామాల వారిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని, స్టాక్ వివరాలు సక్రమంగా నమోదయ్యేలా పర్యవేక్షించాలని జిల్లా వ్యవసాయ అధికారి మరియు ఏడి అగ్రికల్చర్ ను ఆదేశించారు.

# వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ / హైదరాబాద్ (ప్రజాస్వరం) :

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం మంత్రి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు .అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికరాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు ,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణు గోపాల్ రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు.




# ఎరువుల సమస్య రాకుండా చూడాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, (ప్రజాస్వరం) :

రైతులకు ఎరువుల సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి. వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డీఈవో భాగ్యలక్ష్మి, ఏడీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ..ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు.ఎరువులు నిల్వ చేసే గోదాములు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలన్నారు.

# 72 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయండి



మెదక్, జూలై 31 (ప్రజా స్వరం) :

బీసీ బిల్లు కోసం హైదరాబాద్ రథయాత్ర ని జెండా ఊపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రారంభించడం జరుగుతుందని ఇందులో భాగంగా గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో ఐ బి గెస్ట్ హౌస్ లో 72 గంటల నిరాహార దీక్ష జయప్రదం పోస్టర్ ను జాగృతి మెదక్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు పడిగే ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యబద్ధంగా న్యాయమే డిమాండ్ కోసం 72 గంటలు చేసే నిరాహార దీక్షను జయప్రదం కోసం ఇందిరా పార్క్ వేదికగా బీసీలను చైతన్యం చేసి మేధావుల్ని బీసీ సంఘం నాయకుల్ని అందరిని కలుపుకొని బిసి బిడ్డలందరూ ఆలోచన చేయాలి పిలుపు ఇవ్వడం జరిగిందనీ అన్నారు. రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్లో బీసీ బిడ్డలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 72 గంటల నిరాహార దీక్షకు పెద్ద సంఖ్యలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, మల్లేశం, రాజు, రామకృష్ణ, మహేష్, మహిపాల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సుతారి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక





మెదక్, జూలై 31 (ప్రజా స్వరం) :

హనుమాన్ సుతారి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక మెదక్ పట్టణంలో గురువారం జిల్లా అధ్యక్షుడు మన్నే కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా నాయికోటి శేఖర్, ఉపాధ్యక్షుడిగా కే. యాదగిరి, గౌరవ అధ్యక్షుడు రాందేవ్, ప్రధాన కార్యదర్శి గా సుంకరి లింగం, కోశాధికారి గా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి / వీపనగండ్ల (ప్రజాస్వరం ) :

నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో గ్రామ రైతు సంఘం మహిళా సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవనంలో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో పుల్గర్ చర్ల గ్రామంలోనే కాకుండా ఈ కవీపనగండ్ల మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు.జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరిగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని పులగర్ చెర్ల నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ గారు అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు,రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, సీసీఎస్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి ఇప్పుడు గ్రామ రైతు కమిటీ సంఘం, మహిళా సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక




# సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలి

**శామీర్ పేట జూలై 31(ప్రజా స్వరం) :**

తూముకుంట పురపాలక పరిధిలోని దేవరయాంజాల్ లోని పిసరి పుష్పమ్మ రూ:12,28,429/ రూపాయల ఇంటి పన్ను చెల్లించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఏంఎన్ ఆర్ జ్యోతి తూంకుంట పురపాలక సంఘ పరిధిలోనీ ప్రజలు సకాలములో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడగలరని, ట్రేడ్ లైసెన్సులు ఫీజు వెంటనే చెల్లించి పెనాల్టీ నుండి మినహాయింపు పొందగలరని పురపాలక సంఘ ప్రజలను కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వార్డు ఆఫీసర్లను లేదా పురపాలక సంఘ కార్యాలయంలో నేరుగా రెవెన్యూ విభాగం వారిని సంప్రదించగలరని కోరారు.ఈ సందర్భంగా ఆర్ ఓ అర్షద్ అహ్మద్, వార్డు ఆఫీసర్ మహేందర్, బిల్ కలెక్టర్ రాంరెడ్డిలను మున్సిపల్ కమిషనర్ అభినందించారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి / హైదరాబాద్ (ప్రజాస్వరం ) :**

ప్రస్తుత విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్ లలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కొరకు జిల్లా లోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 8లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటేస్టడ్ చేయించి సాయంత్రం 5 గంటలలోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. 10 న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, మరిన్ని వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ క్రీడా రంగానికి

# మంచి భవిష్యత్తు

**హైదరాబాద్ / వనపర్తి (ప్రజాస్వరం ) :**



సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగము సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటము ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అందజేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత విస్తరించబోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు.ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లోని సమస్యలను పరిష్కరించండి

## మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నేత జెల్లీ శైలజ హరినాథ్ వినతి

**మేడ్చల్, జూలై 31( ప్రజాస్వరం ) :**

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్, బిజెపి నేతలు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని అనేక కాలనీలలో ప్రజలు తీవ్రమైన మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నారని వర్షాకాలం వచ్చినప్పటికీ, నీటి సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిశుభ్రమైన తాగునీటిని అందించడం మున్సిపాలిటీ ప్రాథమిక బాధ్యత అయినప్పటికీ, ఈ విషయంలో నిరాశ ఎదురవుతోందని తెలిపారు. ఇదేవిధంగామున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో వీధి దీపాలు లేకపోవడం వల్ల చీకటి రాజ్యమేలుతోందని రాత్రి సమయాల్లో ప్రజలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారని ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇది దొంగతనాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. అనేక కాలనీలలో చెత్త సేకరించే వాహనాలు సక్రమంగా రాకపోవడం వల్ల వీధులు ఖాళీ ప్రదేశాలు చెత్తాచెదారంతో నిండిపోయి మురికి కూపాలుగా పేరుకుపోయిన చెత్త దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని తెలిపారు. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని. పారిశుధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యం గా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటిపైనా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన, ఎలాంటి ఫలితం లేకుంటే పోయిందని, సమస్యల తీవ్రతను గుర్తించి, తక్షణమే వాటి పరిష్కారానికి




చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు,వివిధ మోర్చా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల కల నెరవేరింది

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ( ప్రజాస్వరం ) :**

అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలంలో ముసుగు శ్యామ్ సుందర్ ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను, బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. అలాగే 21 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను,గొల్లపల్లి మండలానికి చెందిన 67 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత..




కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బియ్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, మండల తహసిల్దార్,ఎంపీడీవో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, (ప్రజాస్వరం) :**

సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని అయన పరిశీలించారు.సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని అయన ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక



తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు.

### సోలార్ ప్యానెల్ ఏర్పాటు

**- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టదారుల వివరాలను పారదర్శకంగా

# ఎంక్వయిరీ చేయాలి..




**జగిత్యాల, (ప్రజాస్వరం) :**

రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు, పహానీ లోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సీసీఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీసర్వే) పై గురువారం రాష్ట్ర సీసీఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లు హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), బీఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, ఏడి ఎస్ అండ్ ఎల్ఆర్ఎస్ బీర్పూర్ తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడాతూ అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీసర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహానీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని.. ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు.




## హైదరాబాదులో సంచరిస్తున్న చిరుత ఎట్టకేలకు చిక్కింది!

- గత 12 రోజులుగా హైదరాబాదు శివారు ప్రాంతాల్లో చిరుత కలకలం
- 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు చేసిన అధికారులు
- మొయినాబాద్ ఎకో ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన వైనం

**గండిపేట జులై 31(ప్రజాస్వరం):**గత 12 రోజులుగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని ప్రజలను భయాందోళనకు గురిచేసిన చిరుతపులి ఎట్టకేలకు బోనులో చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కినట్లు అధికారులు ప్రకటించారు. గత రెండు వారాలుగా నగర శివారులో చిరుత సంచారం స్థానికులను కలవరపెట్టింది. మృగవని పార్కు గ్రేహౌండ్స్ పరిధిలో ఈ చిరుత సంచారం తీవ్ర కలకలం రేపింది. చిరుతను బంధించేందుకు అటవీ అధికారులు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు చేసినప్పటికీ, అది అధికారులను ముప్పుతిప్పలు పెట్టింది. ఎట్టకేలకు గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకో పార్కులో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. చిరుతను త్వరలో నల్లమల అటవీ ప్రాంతంలో వదిలిపెట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన తండ్రి



**నారాయణపేట జులై 31(ప్రజాస్వరం):** కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన (తండ్రి) నిందితుడిని మరికల్ పోలీసులు రిమాండ్ కి తరలించారు. సొంత బిడ్డను అల్లారుముద్దుగా,కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రి, బంధాన్ని కూడా మరిచి కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ దుర్మార్గ ఘటన నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలో ఈ నెల 25న చోటుచేసుకుంది. పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చిన కూతురిపై తండ్రి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలికకు రక్తస్రావం కాగా తల్లి ఆరా తీయడంతో విషయం బయట పడింది. దీంతో మైనర్ బాలికను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మైనర్ బాలిక తల్లి తన భర్తపై ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయగా నిందితుడిని హైదరాబాద్లో గుర్తించి రిమాండ్ కు తరలించారు.

## రంగారెడ్డి జిల్లాలో బాల్య వివాహం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31(ప్రజాస్వరం):**రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో జరిగిన ఒక బాల్య వివాహ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గత మే 28న 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలికకు చేవెళ్ల మండలం కందివాడకు చెందిన 40 ఏళ్ల శ్రీనివాస్ గౌడ్‌తో తల్లిదండ్రులు బలవంతంగా వివాహం జరిపించారు. అబ్బాయికి ఆస్తిపాస్తులు బాగా ఉన్నాయని బాలికకు ఇష్టం లేకపోయినా బలవంతంగా ఈ వివాహం జరిపించారు. అయితే ఆషాఢ మాసం అనంతరం బాలికను తమ ఇంటికి తీసుకు వెళ్ళడానికి అబ్బాయి రావడంతో తాను వెళ్ళేది లేదని తేల్చి చెప్పింది. అంతటితో ఆగకుండా తన స్కూల్ టీచర్లకు విషయం తెలియజేస్తూ.. తనకు బాగా చదువుకోవాలని ఉందని, ఈ పెళ్లి బలవంతంగా జరిపించారని, తనను ఎలాగైనా కాపాడమని కోరింది. బాలిక ఇచ్చిన సమాచారంతో ఉపాధ్యాయులు వెంటనే నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌లకు ఇన్ఫర్మేషన్ అందించారు. పోలీసులు, మండలాధికారులు వెంటనే రంగంలోకి దిగి.. బాలిక తల్లి స్రవంతి, వరుడు శ్రీనివాస్ గౌడ్, వివాహం జరిపిన పురోహితుడు ఆంజనేయులు, సంబంధం చూసిన మధ్యవర్తి పెంటయ్యలపై బాల్య వివాహ నియంత్రణ చట్టం (ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, 2006) కింద కేసు నమోదు చేశారు. అనంతరం బాలికను సురక్షితంగా సఖి సెంటర్‌కు తరలించి, అవసరమైన సంరక్షణ ఏర్పాట్లు చేశారు.

## పారిశుద్ధ్య కార్మికురాలికి ఇంటి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 31(ప్రజాస్వరం):**ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి కట్టుకోవడానికి ఇంటి స్థలం లేకపోవడంతో పారిశుద్ధ కార్మికురాలికి ఇంటి స్థలాన్ని విరాళంగా ఇచ్చి మానవత్వం చాటుకున్నారు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్స్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన నిరుపేద పారిశుద్ధ కార్మికురాలు తూర్పటి అండాలు కు ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది, అయితే ఇల్లు కట్టుకోవడానికి ఇంటి స్థలం లేకపోవడంతో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి స్పందించి తన సొంత భూమిలో నుండి 60 గజాల స్థలాన్ని ఉచితంగా విరాళంగా ఇచ్చి గురువారం రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు, సదర రిజిస్ట్రేషన్ దస్తావేజులు స్థానిక చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం సమక్షంలో అయినా పారిశుద్ధ కార్మికురాలికి అందజేశారు, ఓ నిరుపేద కార్మికురానికి ఇంటి స్థలం విరాళం ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్న చింపుల సత్యనారాయణ రెడ్డిని స్థానికులు సోషల్ మీడియా వేదికగా కొనియాడారు, ఈ కార్యక్రమంలో దేవుని ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# జిల్లాలో ఏ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్

- ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు
- స్థలం ఉండి ఇండ్లు లేని అర్హులైన వారందరికి సాంక్షన్స్ ఇవ్వాలి
- యూరియా ఎరువులు వంద శాతం అందుబాటులో నిల్వ ఉండేలా చూసుకోవాలి
- జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి సమస్య వచ్చినా సహించేది లేదు
- ఎలాంటి సమస్య వచ్చినా అధికారులపై వేటు తప్పదు
- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆయా ఎంఈఓలు పర్యవేక్షించాలి
- పల్లె ప్రకృతి వనాలలో అన్ని శాఖల అధికారులు వంద శాతం మొక్కలు నాటాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 31(ప్రజాస్వరం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రత్యేక బృందాన్నినియమించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారిని ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలు, హాస్టల్స్, వసతి గృహాలలో మౌలిక వసతులు, వ్యవసాయం, పారిశుద్ధ్యం, వన మహోత్సవంపై జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థలం ఉండి ఇండ్లు లేని అర్హులైన వారందరికి సాంక్షన్స్ ఇవ్వాలని, గతంలో రుణాలు తీసుకుని, ప్రస్తుతం అర్హులుగా ఉన్న వారికి అవగాహన కల్పించాలని, పీఎం ఆవాస్ యోజన రూరల్ / అర్బన్లో ఎల్ 1 కింద అర్హులైన వారందరిని వెంటనే నమోదు చేయాలని, ముఖ్యంగా ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అదే విధంగా వర్షాకాలం నేపథ్యంలో ఆయా మండల కేంద్రాలలోని గోదాములలో అవసరమైన యూరియా ఎరువులు వంద శాతం అందుబాటులో నిల్వ ఉండేలా చూసుకోవాలని, ఎక్కడ కూడా కొరత లేకుండా, రైతులు రోడ్లపైకి వచ్చే పరిస్థితి రావొద్దని ఆయన వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి సమస్య వచ్చినా సహించేది లేదని, ఏదైనా సమస్య వస్తే సంబంధిత శాఖ అధికారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాణ్యమైన ఆహారం, త్రాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు చూడాలని, త్రాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని, అందుకు సంబంధించి నిధులు కూడా విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సంక్షేమ హాస్టళ్లలో కూరగాయలు నిల్వ చేయకుండా రెండ్రోజులకు ఒకసారి తెచ్చుకోవాలని, వంట గదిని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆయా ఎంఈఓలు పర్యవేక్షించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, పల్లె ప్రకృతి వనాలలో వంద శాతం మొక్కలు నాటాలని, వర్షాలు కురుస్తున్నందున ఆ మొక్కలు పెరిగే అవకాశం ఉందని, సరైన సమయంలో మొక్కలు నాటాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.





ఈ వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్డీ సంగీత, డీఆర్డీఏ పీడీ శ్రీలత, పీడీ హౌసింగ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## తూప్రాన్ పురపాలక పరిధిలో పారిశుద్ధ్య పనులు

**తూప్రాన్ జులై 31(ప్రజాస్వరం):**

మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం తూప్రాన్ పరిధిలోని 5వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ లలో ఊర కుక్కలను, పిచ్చి కుక్కలను బ్లూ క్రాస్ హైదరాబాద్ వారిచే పట్టడం జరిగింది. 1వ వార్డు వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కల్పించడం జరిగింది.వర్షా కాలం దృశ్య అంటు వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్దాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది అలాగే మురికి కాలువలు శుభ్రం చేయడం జరిగింది. 1వ వార్డులో మురికి కాలువలో చెత్త చెదారం ప్లాస్టిక్ బాటిల్స్ మొదలగునవి చెరువు లోకి వెళ్ళకుండా జాలీలు వేయడం జరిగింది.రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. 7వ వార్డులోవాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది,వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయడం జరిగింది.పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే మరియు ఆన్లైన్ చేయడం మొదలగు కార్యక్రమాలు మున్సిపల్ కమీషనర్ గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## టీపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



**శంకర్‌పల్లి జులై 31(ప్రజాస్వరం):**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యుడు మధు యాష్కీ గౌడ్ ని నగరంలోని ఆయన నివాసంలో గురువారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతిభీమ్ భరత్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ కమిటీలు వేయాలని, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని మధుయాష్కి సూచించినట్టు తెలియజేశారు.




## ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేసే వరకు మాల సామాజిక వర్గం శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలిఆర్ఎస్ రత్నాకర్

**ప్రతిపాడు జులై 31(ప్రజాస్వరం)**

ఎస్సీ వర్గీకరణ,దళితుల ఐక్యతపై దేశవ్యాప్త కుట్ర జరుగుతుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఆర్.ఎస్ రత్నాకర్ ఆరోపించారు. కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై పెద్ద కుట్ర జరుగుతుందన్నారు.ఎస్సీ వర్గీకరణను మొట్టమొదటిసారిగా పంజాబ్,హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజం నాటిందని ఆరోపించారు. దీన్ని దేశం మొత్తం మీద మోడీ దళితుల్ని విభజించి పాలించాలనే దురుద్దేశంతో దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్నాడని ఆరోపించారు. వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను ఎస్సీ జాబితాలో ఉన్న 1108 మంది ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని మోడీని ప్రశ్నించారు.అలాగే తెలుగు రాష్ట్రాల్లో 59 కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని,ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగ తీర్చుకుంటుంటే మాలల హోల్సేల్ మేనమామ జగన్మోహన్రెడ్డి మాలలకు అన్యాయం జరుగుతూ ఉన్న ముద్దులతో సరిపెట్టడం తప్ప ఏనాటికి స్పందించలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయాయని, చేసేదేముందని అనుకోకుండా ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైనా ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. ఎస్సీ వర్గీకరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకునే వరకు శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో మాల సామాజిక వర్గం భవిష్యత్తులో ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు కూచికొండ బాబు,నెల్లి సూరిబాబు, తనికెళ్ళ నాని,యమ్మల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల, (ప్రజాస్వరం) :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. గురువారం రోజున జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓపిలను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ,మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్,కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**జగిత్యాల, (ప్రజాస్వరం) :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎండీ. అహ్మద్ పాషా లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని, విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఆనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్,వారి కుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ వాచెస్.. డేంజర్ బెల్స్




ప్రస్తుత కాలంలో అందంగా కనిపించడం, ఫ్యాషన్ ఉండడం అనేది చాలా ముఖ్యం. ఒక మనిషి ఎలాంటి వాడో అనేది కేవలం అతడిని చూసి చెప్పేస్తున్నారు. అందుకే చాలా మంది స్మార్ట్ వాచెస్ ధరిస్తుంటారు. అయితే స్మార్ట్ వాచ్ ధరించడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యానికి ఈ స్మార్ట్ వాచ్ తీవ్రంగా నష్టపరుస్తాయని పేర్కొంటున్నారు. ఈ స్మార్ట్ వాచ్ కారణంగా ఎలాంటి సమస్యలు వస్తాయి? ఏ విధమైన రోగాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

## చర్మ వ్యాధులు

అందంగా కనిపించాలని, పైగా ఫ్యాషన్‌తో ఉండాలని చాలా మంది స్మార్ట్ వాచెస్ వేసుకుంటూ ఉంటారు. అయితే అవే పెను ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ స్మార్ట్ వాచెస్ వల్ల క్యాన్సర్, చర్మ వ్యాధులు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ స్మార్ట్ వాచ్ తయారీలో పాటీ ఫ్లోరో అల్కైల్, పర్ఫ్లోరో హెక్సనోయిక్ యాసిడ్స్ ఉపయోగిస్తారు. ఇది ఆరోగ్యానికి ఎంతగానో హాని చేస్తాయి. ఇవి శరీరంపై తీవ్రంగా ప్రభావం చూపిస్తాయని పేర్కొంటున్నారు.

ఆవు పాలు మంచిదా? గేదె పాలు మంచిదా? ఎలా తెలుసుకోవాలంటే? "ఆవు పాలు మంచిదా? గేదె పాలు మంచిదా? ఎలా తెలుసుకోవాలంటే?"

ఈ రసాయనాలు శరీరంలో సులభంగా కలిసిపోవు. పైగా శరీరంపై అలానే అంటుకొని ఉంటాయి. దీని కారణంగా సమస్యలు వస్తాయి. ఈ రసాయనాల వల్ల సంతానోత్పత్తి సమస్యలు, క్యాన్సర్, చర్మ సమస్యలు, చర్మ క్యాన్సర్, వృషణాల క్యాన్సర్, కిడ్నీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

సుమారు 21 రకాల స్మార్ట్ వాచెస్‌ను పరిశీలించిన తరువాత ఈ నిర్ధారణకు వచ్చామని దీనిపై పరిశోధనలు జరిపిన నిపుణులు పేర్కొంటున్నారు. రోజులో ఎక్కువ సేపు స్మార్ట్ వాచెస్ ధరించి ఉంటున్న వ్యక్తులకే ఈ రోగాలు వస్తాయని చెబుతున్నారు. మితంగా చాలా తక్కువగా స్మార్ట్ వాచ్ ధరించే వారికి ప్రమాదం తక్కువగానే ఉంటాయని చెబుతున్నారు.

ప్రపంచాన్ని వణికిస్తున్న డింగా డింగా వైరస్.. మరో కరోనా కాబోతుందా? సైంటిస్ట్స్ ఏం చెప్పారంటే? "ప్రపంచాన్ని వణికిస్తున్న డింగా డింగా వైరస్.. మరో కరోనా కాబోతుందా? సైంటిస్ట్స్ ఏం చెప్పారంటే?"

## స్మార్ట్ వాచెస్ వల్ల ఉపయోగాలు

స్మార్ట్ వాచెస్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. కొన్ని ముఖ్యమైన సంఘటనల్లో కొందరి ప్రాణాలు కూడా కాపాడతాయి. మనం ఎంత ఫిట్‌గా ఉన్నాము, ఎలాంటి పనులు చేస్తున్నాము?, ఎంత దూరం నడుస్తున్నాము అనేది మనకు తెలుపుతూ ఉంటుంది. ఎన్ని ఉపయోగాలు ఉన్నా ప్రమాదం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు.




# కాకరకాయ ఇలా ట్రై చేయండి .. అదిరిపోయే రుచి.. !



కాకరకాయ పేరు వింటేనే కొంతమంది యాక్ అని అంటుంటారు. వాస్తవానికి కాకారకాయని వండే విధంగా వండితే వెజ్ కర్రీలలో దీనికి మించిన టేస్ట్ మరోదానికి రాదు. అంతేకాకుండా దీనిని తినడం వల్ల అనేక రకాలుగా మన శరీరానికి ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాకరకాయ కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

కాకరకాయ కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు



కాకరకాయ
ఉప్పు
కారం
పసుపు
ఆయిల్
అల్లంవెల్లుల్లి పేస్ట్
కరివేపాకు
ఉల్లిపాయ
టమాటో
జీలకర్ర పొడి
మెంతుల పొడి
చింతపండు

కాకరకాయ కర్రీ తయారీ విధానం

పావు కేజీ కాకరగాయలను తీసుకోండి. చాకుతో వాటిమీద ఉండే బుడుపులను లైట్ గా తీసేయండి. తర్వాత కాకరకాయలను శుభ్రంగా కడిగి ముక్కలుగా కట్ చేసి వాటిని ఓ బౌల్ లో వేసి అందులో 1 టీస్పూన్ ఉప్పు,పావు టీ స్పూన్ పసుపు వేసి మొత్తం బాగా కలిసేటట్లు కలుపి మూత పెట్టేసి 10 నిమిషాలు పక్కనపెట్టుకోండి. 10 నిమిషాల తర్వాత కాకరకాయ ముక్కలను చేతుల్లోకి తీసుకొని బాగా పిసికి వాటిని మరో ఓ బౌల్ లోకి తీసుకోండి. తర్వాత స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి అది వేడెక్కిన తర్వాత అందులో కాకరకాయ ముక్కలు వేసి మంటను మీడియం ఫ్లేమ్ లో పెట్టి లైట్ గా కలర్ మారేంతవరకు వేయించి వాటిని ఓ బౌల్ లోకి తీసుకొని పక్కపెట్టుకోండి. ఇప్పుడు అదే పాన్ లో మిగిలిఉన్న నూనెలో 1 టేబుల్ స్పూన్ సోపు గింజలు,పొడవుగా కట్ చేసిన 2 పచ్చిమిర్చి, చిన్న ముక్కలుగా కట్ చేసిన 1 ఉల్లిపాయను,కొద్దిగా ఉప్పు వేసి వేయించుకోండి. ఉల్లిపాయ ముక్కలు మెత్తగా మగ్గిన తర్వాత అందులో 1 టీస్పూన్ అల్లంవెల్లుల్లి పేస్ట్, కొంచెం కరివేపాకు వేసి వేయించుకోండి. ఆ తర్వాత ఇందులో మీడియం సైజ్ లో కట్ చేసిన 1 టమాటో వేసి టమాటో ముక్కలు మెత్తగా ఉడికేవరకు వేగనివ్వాలి. తర్వాత అందులో కారం,పసుపు,ధనియాల పొడి,జీలకర్ర పొడి వేసి ఇవన్నీ వేసి కలుపుకోండి. తర్వాత ఇందులోనే 10 నిమిషాలు నానబెట్టిన నిమ్మకాయ సైజ్ అంత చింతపండు రసాన్ని,1 కప్పు నీళ్లు, రుచికి తగినంత ఉప్పు వేసి కలుపుకోండి. తర్వాత కాకరకాయ ముక్కలను ఇందులో వేసి పాన్ పై మూతపెట్టేసి మంటను లో ఫ్లేమ్ లో ఉంచండి. సగం వేగితన తర్వాత ఇందులో వేయించి పొడి చేసిన మెంతుల పొడి వేసి ఆయిల్ సపరేట్ అయ్యేంతవరకు ఉడకనివ్వాలి. అంతే కాకరకాయ కర్రీ రెడీ.

MOVIE TIME
07 | ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
01.08.2025
శుక్రవారం | హైదరాబాద్



# మనం కొట్టినం..

## కింగ్డమ్ పై రష్మిక ట్వీట్ వైరల్

- విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ నటించిన కింగ్‌డమ్ సినిమా రిలీజ్
- రష్మిక ఎక్స్‌లో "మనం కొట్టినం" పోస్ట్
- విజయ్ రిప్లైతో సోషల్ మీడియాలో వైరల్!



విజయ్ దేవరకొండ హీరోగా, భాగ్యశ్రీ హీరోయిన్‌గా కింగ్‌డమ్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేసిన ఈ సినిమాని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ మీద నాగ వంశీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఇప్పటికే కొన్ని సార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చిన ఈ సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందు వచ్చేసింది. ఇక ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభిస్తుంది. సినిమా అదిరిపోయింది అని చాలామంది అంటుంటే, సెకండ్ హాఫ్ అంతగా లేదని కొందరు అంటున్నారు.

ఏదైతేనేం, మొత్తం మీద సినిమా కొంతవరకు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో రష్మిక ఆసక్తికరంగా ఎక్స్ లో పోస్ట్ చేసింది. "ఈ విజయం నీకు ఎంత అవసరమో నాకు తెలుసు, అలాగే నిన్ను ప్రేమించే వాళ్లకు తెలుసు, మనం కొట్టినం" అని రష్మిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దానికి విజయ్ దేవరకొండ స్పందిస్తూ "మనం కొట్టినం" అంటూ రిప్లై ఇచ్చాడు. చాలా రోజుల క్రితం నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారనే ప్రచారం ఉంది. దాన్ని వీరు ఎప్పుడూ ఖండించలేదు, అలా అని ధృవీకరించలేదు. మొత్తం మీద రష్మిక చేసిన పోస్ట్‌కి దేవరకొండ ఇచ్చిన రిప్లై అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

# పాపం భాగ్య శ్రీ.. ఆంధ్రాకింగే దిక్కు..

- త్వరలోనే ఆంధ్రాకింగ్ తాలూకా
- ఆ మూవీతో హిట్ కొట్టాల్సిందే
- కింగ్ డమ్ తో అంచనాలు గల్లంతు

భాగ్య శ్రీ బోర్సే.. నార్త్ నుంచి వచ్చిన హీరోయిన్. టాలీవుడ్ లో మొదటి సినిమానే మాస్ మహారాజ రవితేజ సరసన ఛాన్స్ కొట్టేసింది. మిస్టర్ బచ్చన్ తో గ్లామర్ ను ఆరబోసింది. కానీ ఏం లాభం.. ఆరంభం ఆకట్టుకోలేదు. ఆ మూవీ దారుణంగా ప్లాప్ అయింది. అయినా సరే విజయ్ దేవరకొండ హీరోగా భారీ బడ్జెట్ తో వచ్చిన కింగ్ డమ్ మూవీలో ఛాన్స్ కొట్టేసింది. గౌతమ్ తిన్నమూరి డైరెక్షన్ కాబట్టి కచ్చితంగా హిట్ పడుతుందేమో అని ఆశ పడింది. ట్రైలర్ తో అంచనాలు భారీగా ఉండటం వల్ల హిట్ గ్యారెంటీ అనుకుంది. కానీ మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది మూవీ. ఈ రెండు సినిమాల్లో భాగ్య శ్రీ పాత్రకు పెద్దగా స్కోప్ ఏమీ లేదు. కేవలం గ్లామర్ కోసమే తీసుకున్నట్టు కనిపిస్తుంది.

వస్తూనే రెండు భారీ సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నా.. అదృష్టం మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఇక మూడో సినిమా రామ్ పోతినేని సరసన ఆంధ్రాకింగ్ తాలూకా మూవీలో చేస్తోంది. ఆ మూవీతో ఎలాగైనా హిట్ కొడితే మంచి బ్రేక్ వస్తుంది. లేదంటే మాత్రం టాలీవుడ్ నుంచి తట్టా బుట్టా సర్దుకోవాల్సిందే. అసలే సినిమాల్లో సెంటి మెంట్ ఎక్కువగా ఉంటుంది. హిట్ ఇచ్చిన హీరోయిన్ కే అవకాశాలు వస్తాయి. హిట్ లేకపోతే మాత్రం హీరోయిన్ ను ఎవరూ పట్టించుకోరు. ఎంత గ్లామర్ ఉన్నా వారిని పక్కన పెట్టేస్తుంటారు. ఇప్పటికే చాలా మంది గ్లామర్ క్వీన్స్ అలా తప్పకున్న వారే. మరి భాగ్య శ్రీని ఆంధ్రాకింగ్ ఒడ్డున పడేస్తాడా లేదా ముంచేస్తాడా అన్నది చూడాలి.

# 17 ఏళ్ల వయసులోనే ఎంట్రీ.. ముచ్చటగా మూడు దశాబ్దాలు

వినోద పరిశ్రమలో మూడు దశాబ్దాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసింది ఏక్తా కపూర్. ఈ ప్రయాణంలో ఎన్నో పాఠాలు నేర్చుకుంది. తనను తాను తీర్చిదిద్దుకుంది. పదిహేడు సంవత్సరాల వయసులో కెరీర్ ప్రారంభించిన ఏక్తా కపూర్ హిందీలో ఎన్నో టీవీ సోప్ ఒపెరాలను నిర్మించింది. 'క్యోంకీ సాస్ భీ కభీ బహూ థీ' 'కహాని ఘర్ ఘర్ కీ'... వంటివి వాటిలో బాగా పాపులర్ అయ్యాయి. 'బాలాజీ మోషన్ పిక్చర్స్' బ్యానర్‌పై నిర్మాతగా 'ది డర్టీ పిక్చర్' 'డ్రీమ్ గర్ల్' 'క్రూ'లాంటి సినిమాలు నిర్మించింది. 2017లో వీడియో ఆన్ డిమాండ్ ప్లాట్‌ఫామ్ 'ఆల్ట్ బాలాజీ'ప్రారంభించింది.

ఏక్తా కపూర్‌ది నల్లేరు మీద నడకేమీ కాదు. మొదట్లో కొన్ని ప్రాజెక్ట్‌లు ఫెయిల్ అయ్యాయి. ఆరు పైలట్ ఎపిసోడ్‌లు రిజెక్ట్ అయ్యాయి.

'హమ్ పాంచ్' టీవీ సిరీస్ రూపంలో తొలి సక్సెస్ వచ్చింది. ఇక ఆ తరవాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఆంగ్ల అక్షరం 'కె'ను లక్కీ ఆల్ఫాబెట్‌గా భావించే ఏక్తా 'కె'తో ప్రారంభమయ్యే టైటిల్‌తో ఎన్నో షోలు నిర్మించింది. ఏక్తాకపూర్ అదృష్టాన్ని నమ్ముకుందా, తన కష్టాన్ని నమ్ముకుందా అనే విషయానికి వస్తే... ఒక ప్రసిద్ధ మాటను గుర్తు తెచ్చుకోవడం అవసరం.'కష్టపడేవారినే అదృష్టం ఇష్టపడుతుంది''కింగ్‌డమ్ ఆఫ్ ది సోప్ క్వీన్: ది స్టోరీ ఆఫ్ బాలజీ టెలిఫిల్మ్' పేరుతో ఏక్తా కపూర్ బయోగ్రఫీ వచ్చింది.



# 'కింగ్డమ్'.. విజయ్ దేవరకొండ ఖాతాలో విజయం పడిందా?

చిత్రం: కింగ్డమ్; నటీనటులు: విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేశ్, అయ్యప్ప పి.శర్మ, రాజ్‌కుమార్ కసిరెడ్డి, మహేష్, గోపరాజు రమణ తదితరులు; సంగీతం: అనిరుధ్; నిర్మాతలు: నాగవంశీ, సాయి సౌజన్య; దర్శకత్వం: గౌతమ్ తిన్ననూరి;


విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' (Kingdom movie review). సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచింది. మరి.. విజయ్ కెరీర్‌కి ఎంతో కీలకమైన ఈ సినిమా ఎలా ఉంది? యాక్షన్ థ్రిల్లర్ మెప్పించిందా?

**కథేంటంటే..**

సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? (Kingdom Movie Review) ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురుచూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ.

**ఎలా ఉందంటే..**

అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు.




1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. దర్శకుడు ఆ విషయాలపైనే దృష్టిపెడుతూ, అసలైన భావోద్వేగాల్ని ఆవిష్కరించే అవకాశం ఉన్నా, ఆ దిశగా ప్రయత్నం చేసినట్టు లేరు. (Kingdom Movie Review) అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. ద్వితీయార్ధంలోనూ అదే కథే. మరికొన్ని ఉపకథలు తోడవుతూ కథ ముందుకు సాగుతూ ఉంటుంది. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. రెండో భాగానికీ అవకాశం ఉండేలా కథని ముగించారు.

**ఎవరెలా చేశారంటే..**

విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటుడు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. ఆయన చేసిన యాక్షన్ ఘట్టాలు ఆకట్టుకుంటాయి. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. (Kingdom Movie Review) స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. ప్రొడక్షన్ డిజైన్, స్టైలింగ్ కథా ప్రపంచాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేశాయి. ఈ కథని నిర్మాతలు ఎంత బలంగా నమ్మారో ఈ సినిమా నిర్మాణమే చెబుతుంది. (Kingdom Movie Review) సినిమా టేకింగ్, మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది.

**బలాలు**

+ విజయ్ దేవరకొండ
+ కథాప్రపంచం... డ్రామా
+ విజువల్స్, సంగీతం

**బలహీనతలు**

కొరవడిన భావోద్వేగాలు
కొత్తదనం లేని కథనం

చివరిగా: కింగ్డమ్... తన జాతి కోసం నిలబడిన ఓ నాయకుడి కథ

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999